కథ

# నిరంతర శాకుంతలము

-నంబూరి పరిపూర్ణ

గేటు తెరిచిన చప్పుడై, అటు చూచి- ''రండి అన్నపూర్ణమ్మగారు! ఎలావున్నారు? ఆరోగ్యం బాగుంది గదా! బీపీని కంట్రోల్లో వుంచుకుంటున్నారా?'' అని పక్కింటి పెద్దావిణ్ణి పలకరించింది పేపరు చూస్తున్న యశోద.


''మీ దయ వల్ల అంతా బానే వుందమ్మా! మా అమ్మాయికే ఆరోగ్యం బాగలేదు''

''ఆదేం - అలా అంటున్నారు! ఏమైనా జబ్బు చేసిందా?''

''ఫిట్సట - రోజుకు రెండు సార్లు విరుచుకు పడుతోందట''

''అయ్యో! అదేం? మొన్న పండక్కి వచ్చినప్పుడు నవ్వుతూపేల్తూ కంకణంలా మనిళ్ల మధ్య తిరిగింది గదా! ఇంతలోనే ఫిట్సేంటి?





"ఎంతలోకి రావాలమ్మా ఏమైనా! మూణ్ణెల్లుగా మొగుడి పోరు తట్టుకోలేక పోతున్నదట. అల్లుడు మోటరు బైకు కావాలని సతాయిస్తుంటే నలభైవేలు చేతిలో బెట్టాం. మళ్లీ యిప్పుడు మరో పోరట. స్వంత ఇండస్ట్రీ అయితే – లాభం మొత్తం మనదే. పెట్టుబడి కోసం ఆరు లక్షలవసరం.. ఎప్పుడు బయల్దేరతావు? అంటూ రాత్రీపగలూ వేధిస్తున్నాడట శ్యామల్ని. ప్రేమ ప్రేమంటూ – రూపాయి లేని దాన్ని గుళ్లోపెళ్లి చేసుకుని తీసుకొచ్చావని మా అమ్మానాన్న గొడవ చేస్తున్నారు. ఇప్పటికిప్పుడు నేను ఔనంటే పది లక్షల కట్నంతో వచ్చే పిల్లతో వివాహం చేస్తామనీ అంటున్నారు. అంచేత బాగా ఆలోచించుకో. ఏం చెయ్యాల్సిందీ నువ్వు తేల్చుకో – అని క్షణ క్షణం బెదిరిస్తుంటే – ఉక్కిరి బిక్కిరవుతూ – బిడ్డ ఫిట్సులోకి దిగింది" అని భోరుమని ఏడ్చింది అన్నపూర్ణమ్మ.

"అయ్యో! దుఃఖపడొద్దండీ అన్నపూర్ణమ్మగారూ! ఎప్పుడో రిటైరై మీ వారి ఆ కొద్ది పెన్షన్‌తో గడుపుకుంటున్న మీరు లక్షలెలా యివ్వగలరు. ప్రేమించి పెళ్లి చేసుకుని – లక్షల కోసం మరో పెళ్లా! ఎంత వంచన!" యశోద కంఠంలో ఆగ్రహం.

"అదే నమ్మా మరి. ఇప్పటికే దీని నగలన్నీ నడిచి పోయాయి. ఏదో కంప్యూటర్ ఉద్యోగం చేస్తున్నాడు. యిప్పుడు అది చెయ్యడట. మేము లక్షలిస్తే స్వంత ఇండస్ట్రీ పెట్టుకుంటాడట."

"ఇలాగే ఆకాశానికి నిచ్చెన లేస్తూ వుండమని అత్తగారికి చెప్పి మీ కూతుర్ని మాత్రం మీ దగ్గరకి తెచ్చేసుకోండి.

"తీసుకొస్తే డబ్బులేందే కాపరానికి రానివ్వరే!"

"ఐతే శ్యామలని అక్కడే వుంచితే కాపురం నిలబడుతుందా? అతని డిమాండ్లన్నీ అక్కడే వుంటూ తీర్చ గలుగుతుందా? అది సాధ్యం గానప్పుడు – వచ్చేయడం మంచిది గదా!"



"అన్నీ వదులుకు వచ్చెయ్యడమే! పిల్ల బరితెగించి పెళ్లి చేసుకుందని యిప్పుడే చుట్టుపక్కల రాకలేవు. ఇప్పుడిక అన్నీ వదిలొచ్చిందని వింటే వెలేసేస్తారు మమ్మల్ని. చావో బతుకో తను కట్టుకున్నవాడితోనే కర్మను అనుభవించనివ్వండి" అంది తల్లి.

"అసలు శ్యామల్ని తమతో వుండనివ్వాలిగా వాళ్లు. మన బిడ్డను మనం తెచ్చేసుకుని, తగిన వైద్యం చేయించి బతికించుకోవాలి. లోకానికి ఝడిసి ఆ నరకంలోనే వుంచుదామా?"

"ఔనండి. అక్కడ అదిగాని గుటుక్కుమంటే మేమిక ఎవరికోసం బతకాలి! మీ రంటున్నట్లు శ్యామల్ని తీసుకు వచ్చేస్తే – తనకు భద్రత మాకు భరోసా రెండూ వుంటాయి."

"అలా తృప్తి పడితేనే సరిపోదు. చక్కగా ధైర్యం చెప్పి, స్వంతంగా బతికే ఉపాయం చూపించాలి. తనకి మంచి ఆత్మవిశ్వాసం కలిగించే ప్రయత్నాలు నేనూ చేస్తాను. ఆమెకి మేలు చేకూరే ప్రతి పనిలోనూ నా చెయ్యివుంటుంది."

"మీరు ఇంత ధైర్యం చెప్పాక ఎందుకుంటాం. రేపే ఆయనా నేను బయల్దేరతాం శ్యామల కోసం"

***

మరుసటి రోజే అన్నపూర్ణమ్మ,ఆమె భర్తా కూతురి ఇంటికి వెళ్లారు. శ్యామలను తమ వెంట తీసుకు వచ్చేశారు కన్నవాళ్లు. ఇంటి కొచ్చాక శ్యామలకు మనసు భారం తగ్గింది.

యశోదమ్మ శ్యామల్ని ఆప్యాయంగా పలకరించి మాట్లాడింది. తరచుగా వచ్చి ధైర్యం నూరిపోస్తోంది. కాపురం సంగతి మరిచి పోయి డాక్టరు వాడమన్న మందుల్నీ మంచి ఆహారాన్నీ క్రమరీతిలో తీసుకుంటూ, త్వరగా ఆరోగ్యాన్ని పుంజుకోమని పదే పదే చెబుతోంది.

వారం తిరిగే సరికి శ్యామలకు ఫిట్సు రావడం తగ్గిపోయాయ్. నిస్సహాయతస్థానంలో నిబ్బరం నెలకొంది.

ఆదివారం మధ్యాహ్నం తల్లితో కలిసి వచ్చిన శ్యామలను ఆత్మీయంగా పరామర్శించింది యశోద. కాసేపు అవీయివీ ముచ్చటించాక, తన భర్త గొడవ ఎత్తకుండా వుండలేకపోయింది శ్యామల.

"గొప్ప ఉద్యోగానికి తగ్గ అర్హతలుండాలిగదా మనిషికి. అహంకారమైతే వుంది బోలెడంత. స్వంత ఇండస్ట్రీ అంటూ పట్టుకున్నాడు. అందుక్కావలసిన పెట్టుబడి పుట్టింటి నించి తెస్తావా లేదా అని ప్రతి నిమిషం ప్రాణం కొరుక్కుతినడమే. పెళ్లికి ముందు – కట్నం ఒక అతినీచ సంప్రదాయమన్నాడు. సరిగ్గా యిప్పుడు ఆ కట్నం కోసం మరో పెళ్లి చేసుకుంటా, నిన్ను వదిలేస్తా – అంటున్నాడు" అని చెప్పింది వెక్కుతూ.

బాధ తీరేంత వరకూ శ్యామలను దుఃఖపడనిచ్చింది యశోద.

"శ్యామలా! నేటి కాలంలో, నీకు లాగానే చాలా మంది అమ్మాయిలు ప్రేమ వలలో చిక్కుకుంటున్నారు. ఆ తరవాత పెళ్లాడిన ప్రేమికుడి డబ్బు వేధింపులకు ఆహుతవుతున్నారు. బిడ్డలున్న తల్లులు సయితం – ప్రేమిక భర్తల రాక్షసత్వాన్ని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వాళ్లందరికన్నా – నీ పరిస్థితి ఎంతమెరుగో ఆలోచించు. నీకు లానే నా ఆత్మీయ స్నేహితురాలు ఒకరు ప్రేమ పెళ్లి చేసుకుని, బిడ్డల తల్లి అయినాక విద్రోహానికీ, మోసానికీ గురయ్యింది. అయినప్పటికీ గొప్ప ఆత్మస్థైర్యంతో, పౌరుషంతో బ్రతుకుతూ బిడ్డల్ని ఉన్నత చదువులు చదివించి, ఉన్నత సంస్కారులుగా తీర్చి దిద్దింది! ఆమె కథను నీ బోటివాళ్లు తెలుసుకోడం ఎంతో మంచిది. నువ్వు చెప్పమంటే, ఓపిగ్గా వింటానంటే చెబుతాను ఆ గాథ"

"తప్పకుండా వినిపించండి ఆంటీ! నా లాంటి వాళ్లకు కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని యివ్వ వచ్చు నేమో!" అంది శ్యామల.

యశోద కథను చెప్పడం మొదలు పెట్టింది.

***

అది 1946. పదహారేళ్ల ప్రమీల ఇంటర్మీడియట్‌లో జాయినయింది. కాలేజీ విద్యార్థులందరూ దేశ భక్తితో స్వాతంత్ర్య ఉద్యమ సెగలతో విలక్షణమైన ఉత్సాహంతో కనిపిస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధ సంఘాలుగా ఏర్పడిపోయి, విద్యార్థుల హక్కుల కోసమేగాక దేశ దాస్య విముక్తికోసం ముమ్మరంగా ఉద్యమాలు నడుపుతున్నారు. దేశసేవ, దేశదాస్య విముక్తి ప్రధాన లక్ష్యాలుగా వుండిన ఆనాటి రాజకీయ కుటుంబ నేపథ్యమున్న ప్రమీల – ఆ కళాశాల విద్యార్థుల ఉద్యమ చైతన్యానికి సహజంగానే ఆకర్షితురాలయ్యింది. విద్యార్థి సంఘంలో సభ్యురాలై, చురుకైన కార్యకర్తగా మారింది. ఆమె కలుపుగోలు స్వభావం – మిగిలిన సభ్యులందరికీ మంచి సన్నిహితురాలిని చేసింది.

ఇంటర్ రెండో సంవత్సర ప్రారంభం నాటికి – సమర్థతగల విద్యార్థి నాయకురాలిగా గుర్తింపు పొందింది ప్రమీల. అలా చూస్తూ చూస్తూ వుండగానే జిల్లా సంఘానికి సహాయ కార్యదర్శిగా ఎదిగిపోయింది.

జిల్లా విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి ప్రసాద్. సంఘ కార్యక్రమాల నిర్వహణే అతడి ఊపిరి. ఇటు ఉద్యమ నిర్మాణంలో అటు తన విద్యావ్యాసంగంలో ఫస్టు ర్యాంకరు. జిల్లా విద్యార్థి సంఘం వివిధ కార్యక్రమాల్లో, సమావేశాల ఏర్పాట్లలో, కార్యదర్శి ప్రసాద్‌కు తన సంపూర్ణ సహకారమందిస్తుంటుంది ప్రమీల.

ఆర్నెల్ల పరీక్షలు ముగిసి, కాలేజీకి క్రిస్మస్ శలవులిచ్చారు. ఈ శలవుల సమయంలో రాష్ట్ర విద్యార్థి సమాఖ్య మహాసభలు కళాశాలలో జరపాలన్న నిర్ణయం జరిగింది. ప్రచార కార్యక్రమం మొదలు, విరాళాల సేకరించడం వరకూ, చురుకైన పాత్ర తీసుకుంటోంది ప్రమీల. విద్యార్థి మహాసభలు ప్రారంభమయినాయి. మొదటి దినం సభాప్రారంభానికి

## అర్ధరాత్రి ఆటోలో సల్మాన్, కత్రినా షికార్లు...

ఇటీవల సల్మాన్ ఖాన్ ఓ రాత్రి పూట సరదాగా ముంబాయిలోని ఓ రెస్టారెంట్‌కి డిన్నర్‌కి వెళ్లాడు. కత్రినా కూడా అదే రెస్టారెంట్‌కి డిన్నర్‌కి వెళ్లింది. ఇద్దరూ అనుకుని కలిసే వెళ్లారనుకోండి! ఇందులో పెద్ద విశేషమేమీ లేదు. అక్కడ సల్మాన్ కొద్దిగా మందు కూడా పుచ్చుకున్నాడు. కత్రినా హ్యాపీగా డిన్నర్ లాగించింది. ఆ రోజు అర్ధరాత్రి వరకూ సరదాగా గడిపి ఇద్దరూ బయటకొచ్చారు. అంతవరకూ అంతా సవ్యంగానే జరిగిపోయింది. బయటకొచ్చిన తరువాత ఇద్దరూ కారులో వెళ్లకుండా ఆ అర్ధరాత్రి ఓ ఆటో రిక్షా మాట్లాడుకొని అందులో కూర్చుని పోనివ్వమన్నారట! ఇంతకు ముందు కూడా గోవిందాతో కలిసి సల్మాన్ ఆటోరిక్షాలో షికారు చేసిన సందర్భాలు ఉన్నా, కత్రినాతో మాత్రం ఇదే మొదటిసారట! ఆటోరిక్షాలో ప్రయాణం కత్రినాకు ఎలా ఉన్నా, సల్మాన్ మాత్రం బాగా ఎంజాయ్ చేశాడట!

ముందు ఓ మంచి జాతీయ గీతాన్ని ప్రార్థనా గీతంగా పాడి, తరవాత మధ్య మధ్య విరామ సమయంలో 'దేవులపల్లి'వారి దేశభక్తి గీతాలు, శ్రీశ్రీ-ఉత్తేజ భరిత గేయాలు అర్థవంతంగా ఆలపించి - సభికులను త్సాహ భరితుల్ని చేసింది ప్రమీల.

మూడో రోజు బహిరంగ సభలో సీనియర్ నాయకులకు దీటుగా - విద్యార్థి సమస్యల మీద, సమకాలిక సాంఘిక, రాజకీయ సమస్యల మీద - చక్కని విశ్లేషణతో ఉద్వేగభరితంగా ఉపన్యసించింది. రాష్ట్ర నాయకులతో బాటు, సభికులంతా ప్రమీలపై ప్రశంసల జల్లులు కురిపించారు.

జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కుడిభుజంగా ప్రమీల నిలవక పోయుంటే - సభలు అంత జయప్రదమై వుండేవిగావు. సహజంగానే ఇద్దరూ సన్నిహితులైపోయారు. స్నేహమూ చనువూ పెరిగింది. అతనిలో ఆమె పట్ల అనిర్వచనీయ అనురక్తిని కలిగిస్తోంది రోజు రోజుకూ.

ప్రమీల సెకండియర్ పరీక్షలు ముగిసేనాటికి ఉద్యమ నేతలిద్దరూ ప్రేమికులయ్యారు. ఇద్దరివీ ఒకే ఆశయాలు, ఆదర్శాలు, జీవితాలు కూడా ఒకటవ్వాలన్న బలమైన కోరిక. ఒకటైతే చేయి చేయి కలుపుకొని ఉద్యమాన్ని మరింత విస్తరించవచ్చు. తమ సేవలతో సమాజాన్ని మరింత చైతన్య పరచవచ్చు. వివాహ బంధం ద్వారానే సహజీవనం సాధ్యపడుతుంది.

సంఘ సంస్కరణ ఉద్యమాలు ఉచ్ఛస్థితిలో నడుస్తున్న రోజులవి. కులాంతర మతాంతర వివాహాలకు పెద్ద పీటవేస్తున్న కాలమది. ప్రమీల-ప్రసాద్‌ల వివాహానికి ప్రసిద్ధ సంస్కర్తలు కొందరు, ప్రజానేతలు మరికొందరు పెళ్లి పెద్దలుగా నిలబడ్డారు. వధూవరుల చేత ప్రమాణపత్రాల పఠనాన్ని, ప్రకటననూ చేయించి, వాటిని పరస్పర మార్పిడి చేయించి, పూల దండల ఆదర్శవివాహం జయప్రదంగా జరిపించారు.

***

ప్రసాద్-ప్రమీలల పెళ్లి జరిగిన మరికొద్ది నెలలకు 1947 ఆగస్టు పదిహేనున దేశవ్యాప్తంగా మరో బ్రహ్మాండమైన వేడుక జరిగింది. సకల భారతావని - పరాయి పాలన నుండి విముక్తినొంది, స్వతంత్రదేశీయ ప్రభుత్వాన్ని నెలకొల్పుకుంది.

కానీ - ప్రక్కన - నిజాం నియంతృత్వపాలనతో మగ్గుతున్న సోదర తెలుగు ప్రజలింకా స్వతంత్రులవ్వలేదు. నాటికి రెండేళ్లపై నించే ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీల ఉమ్మడి నాయకత్వంలో - ప్రజలు విముక్తి పోరు కొనసాగిస్తూనే వున్నారు. పోరాటాలు - క్రమంగా సాయుధ పోరాటాలుగా మారి - జాగీర్‌దార్ల, దేశ్‌ముఖుల గడీలలో వారికండగా వుండి, గ్రామాలమీద దండెత్తి దుండగాలు జరుపుతున్న రజాకార్ల మూకల్ని ఎదుర్కొంటున్నాయి. భూస్వాముల వేల ఎకరాలు, ప్రజాకోర్టుల ద్వారా భూముల్లేని ప్రజలకు పంచబడుతున్నాయి.

అది ఒక చారిత్రక ఘట్టం! సాటి లేని ప్రజా విజయం!!

ఈ దశలో - భారతదేశం యావత్తుకు సైతం నిజమైన స్వతంత్రం వచ్చిందన్న భావన కలగలేదు. నమ్మక మేర్పడలేదు. వచ్చిందీ అనుకుంటున్న ఈ స్వతంత్రం, కేవలం తెల్లపాలకుల, భారత ధనిక వర్గాల మధ్య జరిగిన అధికార మార్పిడి మాత్రమేనని గట్టిగా భావించారు. దానితో, 'బూర్జువాల' పాలనకు బదులు ప్రజాతంత్ర సోషలిస్టు సుపరిపాలన నెలకొల్పబడాలనీ అందుకోసం తెలంగాణాలో ఉధృతంగా సాగుతున్న ప్రజాసాయుధ పోరాటాన్ని దేశంలోని యితర ప్రాంతాలకు కూడా విస్తరించడం అవసరమన్నది తమ రాజకీయ పంథా అని పార్టీ తీర్మానించి, ప్రకటించింది.

అప్పుడు కొత్తగా ఏర్పడ్డ నవ భారత ప్రభుత్వం - ఈ పంథాను ఓ సవాలుగా రాజకీయకుట్రగా తలచడంతో, ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీని, దాని అనుబంధ సంస్థలన్నిటితో సహా నిరవధికంగా నిషేధించింది. పార్టీ నేతలు, యితర విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నేతలు కార్యకర్తలు - ఎవరు కనిపించినా కాల్చివేయమన్న ఉత్తర్వులు జారీ అయినాయి. ఫలితంగా వివిధ సంఘాల నాయకులంతా అజ్ఞాత వాసంలోకి తరలి పోయారు.

ప్రమీల సెకండియర్ పరీక్షలు ముగిసేనాటికి ఉద్యమ నేతలిద్దరూ ప్రేమికులయ్యారు. ఇద్దరివీ ఒకే ఆశయాలు, ఆదర్శాలు, జీవితాలు కూడా ఒకటవ్వాలన్న బలమైన కోరిక. ఒకటైతే చేయి చేయి కలుపుకొని ఉద్యమాన్ని మరింత విస్తరించవచ్చు. తమ సేవలతో సమాజాన్ని మరింత చైతన్య పరచవచ్చు. వివాహ బంధం ద్వారానే సహజీవనం సాధ్యపడుతుంది.

నవ దంపతులైన ప్రసాదు ప్రమీలలు కూడా అజ్ఞాతంలోకి వెళ్లక తప్పలేదు. రెండేళ్ల పాటు డబ్బుకీ తిండికీ ఇబ్బంది పడుతూ, ఏ క్షణం కాల్పులకు గురి అవ్వాల్సి వస్తుందో అనుకుంటూ అస్థిర జీవితం గడిపారు. ఆ సమయంలో - ప్రసాద్ తండ్రి - అడపాదడపా ఎంతో కొంత మొత్తం - రహస్యంగా కొడుక్కి అందించి దేశంకోసం తన శక్తిమేరకు తోడ్పడిన మాట నిజం. ఆ తండ్రికి తెలియని ఒక ముఖ్య విశేషం - ప్రసాదు తనిష్టప్రకారం, తనిష్టపడ్డ అమ్మాయి ఎవర్నో పెళ్లిజేసుకున్న విషయం! అలాగే - పెళ్లాడిన యువతితో కలిసే ప్రవాసంలో వుంటున్నాడనేది మరింత బొత్తిగా తెలియని సంగతి!

ఇటు ప్రమీల అమ్మానాన్నలు - కూతురు ఏ శలవుల్లోనూ ఇంటికి రానందుకు ఆశ్చర్యపడి, వెంటనే కాలేజి హాస్టలుకి పరిగెట్టి వాకబుచేస్తే -ప్రమీల తన రూమ్ మేట్సుకి సైతం చెప్పకుండా హాస్టల్నించి వెళ్లిపోయిందని తెలిసింది. తమబిడ్డ - ఎందుకలా ఏ కారణం వల్ల అదృశ్యమైందీ, ఎక్కడుందీ అర్థం గాని అయోమయ స్థితికి గురి అయ్యారు. చుట్టుపక్కల్నీ అడిగి వాళ్లు తెలుసుకున్న సంగతి - ప్రమీల ఎవరో పైకులపు విద్యార్థి లీడర్ని పెళ్లి చేసుకుందనీ, అతనితోనే ఎక్కడో రహస్యంగా బతుకు సాగిస్తోందనీ!

తెలివీ చురుకు దనంతోపాటు, చదువంటే పడిచచ్చే తమ కూతురు యిలా చదువును అర్థంతరంగా వదిలి, మాట మాత్రం తెలపకుండా, ఎవరో పరాయి కులపోణ్ణి చేసుకోవటమేంటి! అందుకుతోడుగా ఎవరి కంటు పడకుండా ఎక్కడో బ్రతకడమేమిటి! ఎప్పటికైనా చూడగలుగుతామా తమ బిడ్డను!!

దాదాపు మూడేళ్లపాటు పార్టీ శ్రేణులన్నీ ప్రవాసంలో మగ్గిన తరువాత - ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ - సాయుధ పోరాట మార్గాన్ని వదిలేయడానికి నిశ్చయించింది. ఇకమీదట - ప్రజాప్రాతినిధ్య పార్లమెంటరీ విధానామే తమ పంథాగా వుండగలదని ప్రకటించింది. అంతటితో - అప్పటి వరకు అమలవుతున్న నిషేధాన్ని ప్రభుత్వం రద్దు చేయడం, అజ్ఞాతంలోని నాయకులు, కార్యకర్తలందరితోపాటు ప్రమీల ప్రసాదు కూడా బహిరంగ జీవితంలోకి రావడం జరిగింది. వచ్చిన వెంటనే విద్యార్థి ఉద్యమ పునర్నిర్మాణానికి పూనుకున్నారిద్దరూ.

అజ్ఞాత కాలంలోనే ఒక పాపకు తల్లయ్యింది ప్రమీల. ఈ మారిన పరిస్థితిలో తను పెళ్లిచేసుకున్న సంగతీ, ఓ బిడ్డకు తండ్రయిన సంగతితోపాటు, ఫలాని జిల్లా కేంద్రంలో కాపురముంటున్నట్టు కూడా తన తల్లిదండ్రులకు తెలియజేయడం ధర్మమేగాదు. అవసరమనీ అ.నిపించింది ప్రసాదుకు. స్వగ్రామానికి చేరుకున్నాడు. ఇన్నాళ్ల తరవాత హఠాత్తుగా కొడుకు రావడం - అమితానందమిచ్చింది కన్నవాళ్లకు. కానీ తన పెళ్లివార్త చెప్పగానే - తమ మీద పిడుగేదో హఠాత్తుగా పడినట్లు స్తంభించిపోయారు.

తమది ఎంత పెద్ద భూస్వామి కుటుంబం! అడిగినంత కట్నమివ్వడానికి ఎంతమంది సిద్ధంగా లేరు! తమకు మాట మాత్రం చెప్పకుండా కులం తక్కువ దాన్నెవర్నో చేసుకోవడమా! ఎంతటి పరువు పోయింది!!.. వారి తాప ఉక్రోషాల్ని వారి వారి విధాల వెళ్లగక్కారు తల్లిదండ్రులు.

అనేక విధాల సర్దిచెప్పి, నచ్చజెప్పి చల్లబరిచాడు వాళ్లని - కొడుకు. తరువాత బస్తీ కాపురంలో తన కెదురవుతున్న అనేకానేక యిడుముల్ని వివరించి వెంటనే ఎంతో కొంత మొత్తం సర్దకపోతే వీల్లేదన్నాడు. ఇంతటితోనే సరిపెట్టక, వీలు పడ్డప్పుడల్లా కొంత కొంత సైతం తనకు పంపించడానికి తండ్రిని ఒప్పించి, కాస్త మొత్తంతోనే తిరిగి తన బసకు చేరాడు.

అయితే - తండ్రి కొడుకుల ఆ ఒప్పందం తరువాత నీరుగారసాగింది. ఇన్ని నాళ్లూ, పోలీసుల కంట బడని చాటు జీవితం గడుపుతున్నాడనుకుంటూ, తండ్రి తన శక్త్యాను సారం ఆదుకున్నాడు. ఇప్పుడు తమకే సంబంధం లేని ఆ మొత్తం సంసారపు ఖర్చును ఎందుకు భరించాలి?

తను కుటుంబంనించీ, తండ్రినించీ అందుతుండిన ఆర్థిక మద్దతు ఆగిపోవడంతో ప్రసాదుకు దిక్కుతోచకుండా వుంది. ప్రమీలకి కూడా అంతా అయోమయంగా వుంది. తమలో ఒక్కరికీ సంపాదించే శక్తి

లేదు. పూట పూటకూ యిబ్బంది పడుతున్న స్థితిలో మళ్లీ తనకు కాన్పయి, మగబిడ్డ పుట్టాడు. సరిపడి నంత ఆహారమందక బిడ్డకు పాలు చాలడం లేదు. పోత పాలకీ తరచు విరేచనాలు పట్టుకుంటున్నాయి. డాక్టరుకి చూపించే శక్తిలేదు.

ప్రసాద్ – ఇక్కడి గడ్డు స్థితిని వివరిస్తూ పదే పదే తండ్రికి ఉత్తరాలు వ్రాస్తున్నాడుగానీ అటునించి కనీసం ఒక్కజవాబు రావడం లేదు. దాంతో, స్వంతూ రికి బయల్దేరి వెళ్లి తండ్రిని నిగ్గదీశాడు. ఇద్దరూ వివాద పడ్డారు. తన వాటా ఆస్తి తనకు వెంటనే పంచ మన్నాడు కొడుకు. పంచకపోతే కోర్టుకెక్కుతానని కేక లేశాడు. ఆస్తి పంచితే దాన్ని మూడు రోజుల్లో హారతి కర్పూరం చేసేస్తాడని తండ్రి భయం. దాంతో, పూర్తిగా వర్షాలమీద ఆధారపడ్డ తమ మెట్ట వ్యవసా యంలోని సాధకబాధకాలన్నిట్నీ వివరంగా కొడుకు బుర్రకెక్కించి, కాస్త పెద్ద మొత్తం చేతిలో బెట్టి, నెల కింత చొప్పున యికమీదట పంపడానికి అంగీకరించి, ప్రసాద్‌ను సాగనంపాడు పెద్దాయన.

***

ప్రసాద్ నిర్విరామ కృషితో విద్యార్థి ఉద్యమం తిరిగి విజృంభించసాగింది. అనేక పట్టణ సంఘాల కార్యకర్తల్ని కలిపి, విద్యార్థి సమస్యల మీద బాగా స్పందింపజేసీ, కార్యరంగంలోకి దిగేట్టు ప్రోత్సహిస్తు న్నాడు. పర్యటనల కాలం వారం, రెండు వారాలు పడుతోంది. ఒకసారి ఇల్లు వదిలితే ఇంటి సంగతే గుర్తుండదు. తండ్రి పంపే డబ్బు – టూర్లకే అయిపో తోంది. సంసార అవసరాల్ని గురించి ఆలోచించే వ్యవధీ, తత్వమూ రెండూ వుండవు ప్రసాద్‌కి.

పరిస్థితులు మరీ గడ్డుగా మారి, భరించశక్యం గానప్పుడు "చూడండి ఇంట్లో బియ్యంతో సహా ఒక్క వస్తువు లేదు. పిల్లలు ఆకలికి తట్టుకోలేక పోతు న్నారు. స్నానం చేస్తే – వేసుకుందుకు మరో జత బట్ట ల్లేవు వాళ్లకి. మీకు పర్యటనలోనే సరిపోతున్నందు వల్ల పిల్లలు పస్తులుగానీ నా అవస్థలు గానీ తెలి యడం లేదు. ఇలా ఎన్ని నాళ్లు దొర్లించగలం?" నిస్స హాయంగా నిష్ఠూరంగా అంది ప్రమీల.

"ప్రమీలా! మన పరిస్థితి అందరి లాంటిది గాదనీ, ప్రత్యేకమైందనీ నీకు తెలుసు గదా. మనకు మించి యిబ్బందులు పడేవాళ్లు ఎందరు లేరు? విద్యా రంగమే గాదు, ప్రజల సంక్షేమం కోసం కూడా కృషి చేసే మనకు యిబ్బందులు కలగక తప్పదు. బేలతనా నికిలా లోనవ్వగూడదు; తట్టుకోవాలి" అతి నిబ్బ రంగా వుంటుంది ప్రసాద్ సమాధానం ఎప్పుడూ.

అందీ పొందని అతడి జవాబు ప్రమీలకి ఒళ్లు మండేలా చేస్తుంది. "ఈ బోధనలతో పసివాళ్ల కడు పులు నింపగలమా. పట్టెడన్నం ఒక్కపూటైనా తినందే ప్రాణాలెలా నిలుస్తాయి? ఇంటి అవసరాలకు రూపాయి వుండకపోయినా, మీ పర్యటనల ఖర్చు లకు మాత్రం లోపం వుండగూడదు. అంతేగా!"


దీంతో ప్రసాద్‌కు సర్రుమంటూ కోపమొస్తుంది. గట్టిగా చికాగ్గా ఏదేదో అంటాడు. ప్రమీల ఊరుకోదు. ఎదురు మాట్లాడుతుంది. వాద ప్రతివాదనలు, చిలికి చిలికి సంఘర్షణగా మారతాయి. ఒకరిపై ఒకరు ఆరో పణలకు దిగుతారు. మనసులు గాయపడతాయి. ఆత్మీయత సన్నగిల్లసాగుతుంది.

ఆర్థిక పునాదులు బలహీనమైన కొద్దీ – ఆత్మీయ తలు – ఎంతగాఢమైనవి అయినా అస్థిరతకు లోను గాక తప్పవేమో.

***

విద్యార్థి ఉద్యమాన్ని వివిధ కార్యక్రమాల్నీ శక్తివం తంగా, జయప్రదంగా నడుపుతున్న ప్రసాద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎదిగిపోయాడు. నాయకుడిగా ప్రసాదు కున్న శక్తి సామర్థ్యాన్ని విద్యార్థిలోకం గుర్తిం చింది. అచిర కాలంలోనే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది! ఆ ఎన్నిక ప్రసాదు మకాంను ఢిల్లీకి మార్చింది. సంసారాన్ని తరలించే శక్తిలేదు గనుక అక్కడ తనొక్కడూ వుంటూ, దేశంలోని వివిధ ప్రాంతాల ఉద్యమాలకు మార్గదర్శ కత్వం నెరపుతున్నాడు.

ఇక్కడ ప్రమీల పిల్లల పరిస్థితి అతి దయనీయం. మరీ విషమిస్తున్న పరిస్థితులు అన్ని వివరాల్తో కన్న వాళ్లకి ఉత్తరం వ్రాయక తప్పని స్థితిని కల్పించాయి.




ఉత్తరం చూచీ చూడగానే రెక్కలు గట్టుకు కూతురి దగ్గర వాలారు తల్లీ తండ్రీ. తమ బిడ్డకు పట్టిన గతి గమనించి బావురుమన్నారు. అల్లుడెప్పుడూ పెద్ద నాయకుడిగా ప్రజాసేవ చేస్తుంటాడట – కన్న బిడ్డల సంగతి మాత్రం అక్కర్లేదట! ఏమిటి చిత్రం!.. ఏ దిక్కూలేకుండా బిడ్డ ఒక్కతే ఎలా ఈడుస్తుంది సంసా రాన్ని. తల్లీ పిల్లల్నీ తామే కాపాడుకోవాలి.

వెంటనే ప్రమీల తండ్రి స్వంతింటికి చేరుకుని – ఉప్పు పప్పుల్తో సహా బస్తాడు బియ్యం పట్టుకొ చ్చాడు. ఊళ్లోనే స్వంత మేనేజిమెంటు స్కూలు, అందులో తను హెచ్.ఎం అవడంతో – రెండ్రోజులు మనవలతో గడిపి, తిరిగి వెళ్లిపోగా, తల్లి ప్రమీల వద్ద వుండిపోయింది. తమకి చెప్పకుండా, గోప్యంగా పెళ్లాడి, కష్టాలు కొని తెచ్చుకున్న కూతురి దుడుకు తనానికి ఎంత కోపమొచ్చిందో, అంత జాలిగానూ మారింది. తల్లి ఇంటి పనంతా చక్కబెడుతుండగా, ప్రమీల ట్యూషను కుదుర్చుకు చెప్పడం మొదల య్యింది. మరో పక్క ఉద్యోగం కోసమని గవర్న మెంటూ, మున్సిపలు ఆఫీసుల చుట్టూ తిరుగు తోంది. ఎంతో వినమ్రంగా తన పరిస్థితిని అధికార్లకు వివరించడం వల్ల – ఎల్.డి.ని లీవు వెకెన్సీలు ఏర్పడ్డ ప్పుడల్లా ప్రమీలను నియమిస్తున్నారు. ఇంత మాత్రం సంపాదించి బిడ్డల పోషణ చెయ్యగల్గుతున్నందుకు ఎంత తృప్తి తనకు!

తండ్రి కేవలం తనకు మాత్రమే డబ్బు పంపుతూ, ప్రమీల పిల్లల సంగతి అసలు పట్టించుకోడం లేదని ఆమె వ్రాస్తుండడంతో – పిల్లల కోసమైనా ఎంతో కొంత వీలును బట్టి పంపుతుండమని – నొక్కి నొక్కి ఉత్తరం వ్రాసిన కొడుకుకు యిలా సమాధానం వ్రాశాడు పెద్దాయన.

బాబూ ప్రసాదూ!

నీవు వ్రాసిన విషయాలు గ్రహింపయినాయి. వందెకరం ఆసాములమని మనకి మంచిపేరుంది గాని ఏం లాభం! మన మెరక వ్యవసాయం నికర మైంది గాదు. వానల్లేనప్పుడు పొలాలన్నీ బీళ్లే. ఏటా పెట్టుబడీ, సాగూ తప్పవు. ఈ సంవత్సరం పండితే, మరు సంవత్సరం ఎండిపోవడం. అరకొర రాబడే ఎప్పుడూ మనకుంటూ మిగుల్తున్నవి బ్యాంకుల్లోన్లు, ప్రోనోట్లమీద అప్పులు. నీకు పంపుతుండేది సైతం అప్పులు తెచ్చేసుమా?

నాన్నా! తెలిసీ తెలియని వయసులో ఏదో ఆదర్శ మని, కులం, అంతస్థుల పరంగా మనకు సరిపోని పిల్లను చేసుకున్నావు. నువ్వు కాదనచ్చు–కానీ యిది పెద్ద తప్పటడుగు, తలకెక్కించుకున్న బరువు. మన వాళ్లందరిదీ యిదేమాట. ఇప్పటికైనా నీకు లక్షల కట్నంతో పిల్లనిచ్చే బంధువులున్నారు. నువ్వు 'ఊ' అంటే చాలు. కులమింటి పిల్ల ఈ ఇంటి కోడలవుతుంది.

లోగడ జరిగింది పార్టీ పెద్దలు చేసిన 'దండలపెళ్లి' రిజిష్టరయ్యింది గాదు. ఆ పిల్ల చదువుకున్నది గాబట్టి రిజర్వేషనుతో ఉద్యోగం సంపాదించుకోగలదు. నువ్వు మళ్లీ మన కులపు పిల్లను చేసుకుంటే – డబ్బు యిబ్బందులసలుండవు. నీ కార్యక్రమాలన్నీ కూడా సాఫీగా నడుస్తాయి. దూర దృష్టితో ఆలోచించగలవు – అంటూ ముగించాడు తండ్రి.

పెద్దాయన సూచన – ప్రసాద్‌ను మొదట చాలా

గంద్రగోళానికి గురిజేసింది. కానీ – ఆచరణాత్మక దృష్టికి – ఆశాజనకమైన కొత్తకోణాలు అగుపించాయి.

***

ప్రసాదు పదినెలల తరవాత రాగలిగాడిప్పుడు. భర్త రాకకు సంతోషంగా వున్నా మరో వైపు మన సులో గూడుగట్టిన బాధకెలికేసింది ప్రమీలకు. ఇల్లు ఎలా గడుస్తోంది, పిల్లల నెలా పోషిస్తున్నావు అనే మాటే అడగడే!.. పైగా తనెంతో ప్రయత్నంతో, వేకెన్సీ పోస్టులు సంపాదించి బిడ్డల సంరక్షణ చేస్తున్నదో చెబుతోంటే శ్రద్ధగా వినడం గానీ ఓదార్చి బుజ్జగిం చడం గానీ లేదే!... స్పందనే లేని భర్తపైన ఉక్రోషం ముంచుకొచ్చింది. "మీ ధ్యాస – నిరంతరం దేశమ్మీద సమాజమ్మీదే వుండచ్చు. తప్పని నేను అనను. అయితే మనం ఓ కుటుంబాన్ని ఏర్పరచుకున్నాక దాని బాధ్యత తీసుకోవాలి గదా! దేశం, ప్రజల యోచన వున్నవాళ్లకి – కన్నబిడ్డలు వారిలో భాగమే నని ఎందుకు తట్టదు?'' అంటూ నిలదీసింది ప్రమీల.

"తట్టక గాదు. ఎన్ని యిబ్బందులున్నా, జన జీవన స్థితిని, గతిని మార్చే పనులకే ప్రాధాన్య మివ్వాలి మనం. ఇది నీకు ప్రత్యేకంగా చెప్పవలసిన మాటా!'' అన్నాడు భర్త.

"ప్రజా రంగంలో, మరీ మహిళా ఉద్యమంలో కృషి చెయ్యాలని కొండంత ఆశనాకు. ఆ ఆశయాలే గదా మనల్ని కలిపింది! దంపతులమై బిడ్డల్ని ప్రపం చంలోకి తెచ్చాం. వాళ్ల సంరక్షణ, సంసార బాధ్యతలు – కట్టు గొయ్యలయి, ఎంత తపనవున్నా నన్ను అవి కదలనివ్వవే! మీకు మల్లే నేనూ వదిలేస్తే ఏమవు తారు పిల్లలు? ప్రజానాయకులు చాలామట్టుకు పూల రంగల్లా గావచ్చు గానీ, మహిళా కార్యకర్తలు అలా కాలేరు ఎప్పుడూ''

'పూల రంగడు' అన్న పలుకు – బాణం ములు కులా గుచ్చుకుంది ప్రసాద్‌కు.. ఎంతగొప్ప నాయ కుడు తను! మరెంత గొప్ప కుటుంబం తమది!... "కష్టాలే ఎరగని ఇంటి నించి వచ్చావా నువ్వు? అవి బాగా అనుభవమ్మెయుండి, ఆశయ సాధనకు ఏ కష్ట మైనా సహిస్తావనుకోబట్టే నిన్ను చేసుకున్నా; మాలో ఎవరూ దొరకకనా! నీ దృష్టిలో నా విలువెంతో అర్థ మైంది. ఏదో యిద్దరు బిడ్డల తల్లివని గాని, మా వాళ్లు పోరుతున్నట్టుగా మాలోనే మరో పిల్లను పెళ్లాడడం ఎంత సేపు నాకు?''

అవాక్కయ్యింది ప్రమీల. ఆనాడు యితన్నేనా అందరూ – గొప్ప సంస్కారీ, విప్లవ యోధుడంటూ కీర్తించి తనను నమ్మించింది! ప్రథమ శ్రేణి చదువరిగా, మెడిసిన్ చేయాలని కోరుకునేది తను. పెద్ద నేతల చేత చెప్పించాడతను. అమాయకంగా తను పెళ్లికొప్పు కుంది. పెళ్లి కోసమని తపించిపోతోంటే, దయదలిచి పెళ్లాడి తననుద్ధరించాడా? కట్నాల మార్కెట్ల సంత గొడ్లకీ, యితనికి మరిక ఏమిటి తేడా?!

***

మళ్లీ ఢిల్లీకి చేరాక – ఎడతెగని ఆలోచనలు ప్రసా ద్‌కి. ఎంత త్వరగా ఎంత గొప్ప నాయకుడవుతానా అన్నయావ.

చివరకు ఒక స్థిర నిశ్చయానికి వచ్చాడు ప్రసాద్. త్వరలో విద్యార్థి నాయకత్వం చాలించి, పార్టీ నాయకు డవ్వబోతున్న తనకు – గ్రామాల పర్యటనలు, ప్రజ లతో సంబంధాలు బాగా పెరుగుతాయి. ఖర్చులూ పెరిగి డబ్బు అవసరం ఎక్కువవుతుంది. నాన్న వాళ్లు కుదిర్చే పెళ్లి చేసుకుంటే, ఆ వచ్చే కట్నం డబ్బులు తన కార్యక్రమాలన్నిటికీ చక్కగా ఉపయోగపడతాయి.

పిల్లల వ్యవహారం – ఏదో ఒక విధంగా ప్రమీలే నిర్వహించుకోగలదు.

వెంటనే తల్లికీ తండ్రికీ గ్రీన్ సిగ్నలిచ్చాడు ప్రసాద్. పెళ్లి ఏర్పాట్లన్నిటినీ క్షణాల మీద కానిచ్చారు పెద్దలు. ఆగమేఘాల మీద వచ్చి, పెళ్లికొడుకై, పురోహితుడు చెప్పినట్టు మంత్రాలు వల్లించి, కొత్త వధువుకు తాళి గట్టి, వెంటనే తనతో ఉత్తరదేశం తీసికెళ్లాడు ప్రసాద్.

***

ఈ సరికొత్త పెళ్లి ఎంత గోప్యంగా జరిగితేనేం – ప్రమీలకు తెలియకుండా వుంటుందా. అయినా ఆమె అణు మాత్రం కలవరపడలేదు. నిబద్ధ విప్లవ యోధు డనుకొని, చిన్నవయసులో, కేవలం ప్రమాణ పత్రాల సాయంతో అతడిని ఆదర్శవివాహం చేసుకుంది. పెళ్లి రిజిస్ట్రేషన్ ఆలోచనే లేకపోయింది. ఇలా అవకాశవాది అవుతాడని కలలో కూడా అనుకోలేదు తను.

మంచి ధృఢ నిశ్చయంతో – తిరిగి చదువును సాగించి, డిగ్రీ సంపాదించింది ప్రమీల. డిగ్రీతో పాటు సర్వీసు కమిషను పరీక్షలో నెగ్గి, మహిళా సంక్షేమశాఖ సర్వీసు హోం సూపరింటెంటుగా బాధ్యతలు చేపట్టింది. సర్వీసు హోములోని యువతులంతా వితంతువులు, భర్తల చేత విడిచి పెట్టబడ్డ వాళ్లు. వీరి పరిస్థితే తనది కూడా. మూడేళ్ల కాల పరిమితిలో – తమ స్థాయి కను గుణంగా చదువులో, వృత్తిపనులో నేర్చుకుని స్వతం త్రంగా, ధైర్యంగా జీవితాలు సాగిస్తారు.

సూపరింటెంటు ప్రమీల – తన జీవితంలోని ప్రతి పైసా – తన కూతురూ కొడుకుల చదువు కోసం వెచ్చించుతోంది. విశేష క్రమశిక్షణ, చక్కని అభిరు చులు అలవర్చుతోంది బిడ్డలు వయసుతోపాటు, చదువులో అద్భుతంగా ఎదిగారు వీళ్లు. కూతురు పి.హెచ్.డి కూడా చేసి యూనివర్సిటీ లెక్చరర్ అయ్యింది. కొడుకు ఎంటెక్ డిస్టింక్షన్లో పాసై డిఫెన్సు ఆఫీసరుగా ఢిల్లీలో పనిచేస్తున్నాడు.

***

"అంత గొప్ప ప్రజానాయకుడే అంత విద్రోహానికి పూనుకున్నప్పుడు – మా ఆయన లాంటి సోమరి పోతులు – తేరగా వచ్చే డబ్బుకోసం వెంపర్లాడ్డం సహజమే గదా ఆంటీ!''

"ఔనమ్మా! ఈ కాలపు యువకులు పౌరుషం విడి చేసి ఈజీ మనీ కోసం ఎంతకైనా దిగజారుతున్నారు గదా! కట్నాలు భారీగా గుంజింది చాలక, అదనపు కట్నాలు తెచ్చివ్వనందుకు భార్యల్ని చంపుతున్నారు. తిరిగి లక్షల కట్నం తీసుకుని మరొక యువతి మెడలో (ఉరి) తాళి గడుతున్నారు. అది సరేగాని – నీ కాపురం విషయంలో నువ్వు ఏం చెయ్యాలనుకుంటు న్నావూ చెప్పు''

"ఆ కాపురం మరిక వద్దు లెండి. ఆ ప్రమీలమ్మ లాగ కష్టపడి చదువుకుంటా. డిగ్రీ అవగానే 'లా' చేస్తా. ప్రేమ పేరుతో బలవుతున్న స్త్రీల కేసులన్నీ గెలి పించి తీరుతా'' అత్యంత ఆవేశంతో, ఉద్వేగంతో తన నిర్ణయాన్ని ప్రకటించింది శ్యామల.

"శహభాష్! బ్రహ్మాండంగా వుంది నీ నిర్ణయం! ఇంక నీ అడుగు ముందుకే, ముమ్ముందుకే!''

*



## దీపిక బర్త్‌డేకి రణబీర్ గైర్హాజర్?

దీపికా పదుకునే, రణబీర్ కపూర్(నీతూసింగ్, శశికపూర్ ముద్దుల తనయుడు)ల మధ్య ప్రేమ వ్యవహారం బెడిసికొట్టిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. వీటికి తాజాగా జరిగిన ఓ సంఘటన ఊతం ఇస్తోంది. గత కొంతకాలంగా దీపికా, రణబీర్‌లు ప్రేమించుకుంటున్నారని అందరూ భావిం చారు. ఇటీవల దీపిక 23వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది.తన పుట్టినరోజు వేడుకల్లో భాగంగా దీపిక తల్లిదండ్రులతో కలిసి ముంబాయిలోని సిద్ధి వినాయక టెంపుల్‌కి వెళ్లి వచ్చింది. ఇదంతా షరా మామూలే కదా! అని కొట్టిపారేయకండి. గుడికి దీపికాతో రణబీర్ వెళ్లకపోవడమే పలు అనుమానా లకు తావిస్తోంది. ప్రేయసి పుట్టినరోజు నాడు ఆమెతో కలిసి గుడికి వెళ్లకపోవడం ఏమిటి? అని పలు వురు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ గైర్హాజరుకు సంబంధించి ఇద్దరికీ వేర్వేరు కారణాలు ఉన్నాయి. దీపిక తన తాజా చిత్రం 'చాందిని చౌక్ టు చైనా' సినిమా ప్రమోషన్ వర్క్‌లో బిజీగా ఉంటే, రణబీర్ కత్రినాతో కలిసి నటిస్తున్న 'రంజిత్' షూటింగ్‌లో ఊపిరాడకుండా ఉన్నాడట! అదీ సంగతి!! అందుకే దీపిక పుట్టినరోజు నాడు గుడికి వెళ్లలేకపోయాడు పాపం!